# విందు

గ్రామస్థులు కొంతమంది సాయంత్రంపూట తీరిగ్గా రచ్చబండ మీద కూర్చొని లోకాభిరామాయణం చర్చించుకుంటున్నారు. దుకాణదారుడు తన స్వాతిశయం తెగ వెళ్లబోసుకుంటున్నాడు తాను ఎన్నో ఘనకార్యాలు చేశాననీ, యింకా ఎన్నో చేస్తాననీ, సాక్షాత్తూ ప్రభువువారి జనానాలోకే వెళ్లి పోయాననీ-చెబుతున్నాడు.

అక్కడున్నవాళ్లలో - తొట్రు కళ్లా అతి బీదవాడు-ఒకడికి యీ మాటలకు చిర్రెత్తుకొచ్చి 'ఓ! యిదీ ఓ ఘనకార్యమే! నేను తల్చుకుంటే, ప్రభువువారి పక్కనే కూర్చుని భోంచేస్తాను' అన్నాడు.

'ఏమిటీ అంటున్నావు? నీ జీవితంలో అసాధ్యమయినవిషయాన్ని గురించి అలక్ష్యంగా మాట్లాడుతున్నావు—' అన్నాడు దుకాణదారు.

'నా వల్ని వస్తే, నా మాట, మన్నిస్తుంటారు.'

'సీతరంగాడు.'

ఇట్లా వాళ్లు చాలసేపు వాదించుకున్నారు. చివరకు పేదవాడు- 'ఊరికే వాళ్లాడుకుని ప్రయోజనం ఏమిటి? ఇదిగో పందెం వేస్తున్నాను, నేనే ప్రభువువారితో విందారగిస్తే, నీ రెండు గుర్రాలనీ నాకిచ్చెయ్యాలి. నేను ఓడితే నీకు మూడుసంవత్సరాలపాటు దమ్మిడీ ప్రతిఫలం ఆశించకుండా ఊడిగం చేస్తాను' అన్నాడు.

## రామానుజాచార్య

దుకాణదారుకి పంతం వచ్చింది. 'మంచిది-గుర్రాలే కాక దూడని కూడా యిచ్చేస్తాను, నువ్వే గెలిస్తే. యిక్కడున్న పెద్దమనుషులంతా సాక్ష్యం.'

అందరూ ఎవరిదారిని వాళ్లు వెళ్ళిపోయారు.

పేదవాడు ప్రభువువారిదగ్గరికి వెళ్లాడు. 'మీతో ఓ చిన్న రహస్యం మాట్లాడాలి. చూడండి, నా టోపీ అంతటి నిఖార్సైన సువర్ణం విలువ ఎంత వుంటుందంటారు?'

ప్రభువువారు ఏమీ మాటాడలేదు. చప్పట్లు చరిచి నౌకర్ని పిలిచారు-'ఒరే, యితను నా-రెండు ప్రియులు వస్త్రా - మా యిద్దరికీ భోజనం తయారు చెయ్యి... కూర్చోండి, కూర్చోండి బాబూ. యిదే మీ యిల్లు అనుకోండి. తృప్తిగా భోంచేయండి.'

ప్రభువువారు పేదవాడిని గౌరవనీయమైన అతిథిగా ఆదరించారు. ఆయన ఎంతో ఓర్పుగా బంగారపు ముద్దను స్పృశించాలనే కోరికని అణుచుకుంటున్నారు.

'ఆ! ఇప్పుడు తొందరగా వెళ్లి సువర్ణభాండాన్ని పట్టాండి. మీకు కావల్సినంత భూమీ, బండీ కూడా యిస్తాను.'

'అయ్యో, నాదగ్గర సువర్ణభాండం అంటూ ఏమీ లేదండీ. ఊరికే దాని ధర విచారిద్దామని వచ్చాను'

ప్రభువువారు రౌద్రులయ్యారు. 'అవతలికి పో, ఫూల్' అన్నారు.

'మీ అంతటివారు నన్ను గౌరవనీయమైన అతిథిగా చూసినప్పుడూ, ఆ దుకాణదారుడు ఈ విందుకోసం రెండు గుర్రాలూ, దూడని పందెం వొడ్డినప్పుడూ - యింక నేనెట్లా 'ఫూల్' నవుతాను?' అంటూ పేదవాడు మనసులో మురిసిపడుతూ వెళ్ళిపోయాడు.

['రష్యన్ జానపద సాహిత్యం' నుంచి] ★

---

“మాయ” అంటే ఏమిటో బోధపడిందా”? అని అన్నాడు.

పార్వతీపరమేశ్వరులు భూలోక సంచారం ముగించుకొని కైలాసానికి వెళ్లారు! మనకథ కంచికి వెళ్లింది! ★